పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 10: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్లు, వార్డు అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల మొబైల్‌యాప్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలాంటి ఒత్తిడులకు లొంగకుండా ప్రభుత్వ మార్గదర్శకాలు పాటిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్‌మూర్తి, హౌసింగ్ డీఈఈలు భగవంత్‌రావు, అశోక్‌కుమార్, ఏఈలు అల్లాజి, సుభాష్‌రెడ్డి, అధికారులు ప్రవీణ్, భానుప్రకాష్,యాదవ్‌రెడ్డి,అధికారులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తాం

కాప్రా వార్డు కార్యాలయంలోసర్వే వివరాల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న సర్కిల్ డీసీ జగన్, అధికారులు

కాప్రా, డిసెంబర్ 10: సమగ్ర కుటుంబ ఆర్థిక సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని కాప్రాసర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ అన్నారు. మంగళవారం కాప్రా వార్డు కార్యాలయంలో జరుగుతున్న సమగ్రకుటుంబ ఆర్థిక సర్వే వివరాల ఆన్‌లైన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. కాప్రాసర్కిల్‌లో మొత్తం 98,073 కుటుంబాలు ఉన్నట్టు ప్రాథమికంగా గుర్తించామని, 859 మంది ఎన్యూమరేటర్లు సమగ్ర సర్వేలో పాల్గొని 84072 కుటుంబాలకు సంబంధించి సర్వే(85.72శాతం) పూర్తి చేశారని అన్నారు. ఇప్పటి వరకు దాదాపు 34వేల కుటుంబాల ఆన్‌లైన్ నమోదు పూర్తి అయినట్టు తెలిపారు. వారం రోజుల్లో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పూర్తి చేస్తామన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ యూనిట్ ఎస్ఎన్ఐఎస్‌టీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రీతిజీవన్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు.

శామీర్‌పేట, డిసెంబర్ 10 : ప్రతి ఒక్కరూ పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతలను పాటించాలని అప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చునని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఎస్ఎన్ఐఎస్‌టీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రీతిజీవన్ అన్నారు. మూడుచింతలపల్లి మండలం కేశ్వాపూర్ గ్రామంలో గ్రామ వికాస్ శిబిరంలో భాగంగా ఎన్ఎస్ఎస్ గ్రామ శుభ్రత, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

వైకల్యం గల పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

భవిత స్కూల్‌ను ప్రారంభిస్తున్న ఎంఈఓ జ్యోతి రెడ్డి

మల్కాజిగిరి, డిసెంబర్ 10: శారీరక, మానసిక వైకల్యం ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధవహిస్తున్నామని మల్కాజిగిరి మండల విద్యాధికారి జ్యోతి రెడ్డి అన్నారు. మంగళవారం అల్వాల్ సర్కిల్‌లో సమగ్ర శిక్ష అభియాన్ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం విద్యా వనరుల భవిత స్కూల్‌ను ఏంఈఓ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, అంగన్‌వాడీ టీచర్ శ్రీవాణి, మహేందర్, మున్నా, మంజుల తదితరులు పాల్గొన్నారు.

లారీల బ్యాటరీలు చోరీ

కీసర, డిసెంబర్ 10: గుర్తు తెలియని వ్యక్తులు 15 లారీల్లోంచి బ్యాటరీలను చోరీ చేసిన ఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కీసరలోని శ్రీనివాసనగర్ కాలనీలో రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆగి ఉన్న 15 లారీల్లోంచి బ్యాటరీలు ఎత్తుకెళ్లారు. బాధితులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే వరకు ఉద్యమిస్తాం

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 10: ఘట్‌కేసర్‌లో రైల్వే బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగించాలని మండల రైతు సేవా సహకార సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు పదో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో గౌడ సంఘం సభ్యులు వెంకట్ రావుగౌడ్, రమేశ్ గౌడ్, బాలకృష్ణ గౌడ్, నందగోపాల్ గౌడ్, ఎరుకల రమేశ్ గౌడ్, నంబియార్ గౌడ్ కూర్చున్నారు. వారికి సార శ్రీనివాస్ గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, జేఏసీ చైర్మన్ మారం లక్ష్మారెడ్డి, సహకార సంఘం చైర్మన్ రాంరెడ్డి, డైరక్టర్ రేసు లక్ష్మారెడ్డి సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం స్పందించి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఎం డీ సిరాజ్, సభ్యులు కమలాకర్, ప్రమోద్ గుప్తా, కిషోర్ గౌడ్, రవిశంకర్, చిన్న శ్రీనివాస్ గౌడ్, మధు గౌడ్, పల్లె విజయ్ గౌడ్, ఏం ఏ ఖలీల్, అభిమన్యు గౌడ్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలుపుతున్న సార శ్రీనివాస్ గౌడ్.

అరాచకాలకు నిలయం రేవంత్ పాలన

- తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడం హేయం
- తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకాలు

చిలుకానగర్‌లో తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే బండారిలక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల

జవహర్‌నగర్: తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన లలితాయాదవ్, శోభాగౌడ్

శామీర్‌పేట: బొమ్మరాశిపేట చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు.

గౌడవెల్లి గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి

మేడ్చల్ రూరల్, డిసెంబర్ 10: తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడం హేయమైన చర్య గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మేడ్చల్ మండల, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, భాస్కర్ యాదవ్ అన్నారు. తెలంగాణ తల్లి ముద్దు..సవతి తల్లి వద్దు అనే నినాదంతో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మేడ్చల్ మండలంలో రాజబొల్లారం, పూడూర్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని గౌడవెల్లి గ్రామంలోని అసలైన తెలంగాణ తల్లి విగ్రహాలకు బీఆర్ఎస్ నేతలు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఏండ్ల నుంయి కొలిచే తెలంగాణ తల్లి విగ్రహ రూపరేఖలను మార్చి కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్ మార్క్‌ను ఏమి చేయలేని సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణతల్లి రూపాన్ని మార్చడం హేయమైన చర్య అని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతినేలా చేసిన సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పి తెలంగాణ తల్లి రూపరేఖలపై పునరాలోచించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ పీఏసీఎస్ చైర్మన్ రణదీప్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రాజు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, జగన్‌రెడ్డి, బాబు యాదవ్, గణేష్, కౌన్సిలర్ గణేష్,నాయకులు సందీప్ గౌడ్, రఘుపతిరెడ్డి, రఘు, మహేందర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

- **మల్లాపూర్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, జెర్రి పోతుల ప్రభుదాస్‌తో కలిసి క్షీరాభిషేకం, పంచామృత అభిషేకం చేసి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అరాచకాలకు నిలయంగా మారిందన్నారు. తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అయిన తెలంగాణ తల్లిని మార్చడం పెద్ద తప్పుగా తెలంగాణ సమాజం భావిస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.
- **ఉప్పల్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు టీఆర్ఎస్ ఆధ్వర్యంలో చిలుకానగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.
- **శామీర్‌పేట:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు తూంకుంట మున్సిపాలిటీ బొమ్మరాశిపేటలోని తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఎల్లూభాయి బాబు, మాజీ జడ్పీటీసీ అనితలాలయ్య, మాజీ సర్పంచ్‌లు కు మార్‌యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి ప్రభాకర్,నాయకులు వెంకట్‌రెడ్డి, కుమార్, గిరి, కృష్ణ, రమేశ్, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.
- **జవహర్‌నగర్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు తెలంగాణ జాగృతి జిల్లా కన్వీనర్ మేక లలితాయాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మల్కాజిగిరి కన్వీనర్ శోభాగౌడ్, శ్రీలత, ఉషశ్రీ, పెంటమ్మ, హేమలత, సరిత, రాధిక, సారథి, హంసవేణి, ఉమ తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్ చౌరస్తాలోని తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, డిసెంబర్ 10: పేదల ఆరోగ్యానికి మెరుగైన వైద్య సేవలు అందిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో వెంకటాపురం డివిజన్ చెందిన మోహన్‌లాల్‌కు రూ.24వేలు, గంగా ముత్యాలరావుకు రూ.58,500, లక్ష్మికి రూ.17 వేలు, భాగ్యలక్ష్మికి రూ.47వేలు, పవన్‌కల్యాణ్‌కు రూ.20వేలు, జయమ్మకు రూ.60 వేలు, మల్లారెడ్డికి రూ.25,500ల సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే మర్రి అందజేశారు.

ఘట్‌కేసర్ తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

ధరణి అప్లికేషన్స్, ప్రభుత్వ భూములపై సమీక్ష

ఘట్‌కేసర్ తహసీల్దార్ కార్యాలయంలో ఆక్రమణలపై సమీక్ష నిర్వహిస్తున్న అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి

ఘట్‌కేసర్‌రూరల్, డిసెంబర్ 12: ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచించారు. ఘట్‌కేసర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న ధరణి అప్లికేషన్స్, ల్యాండ్ అక్విజేషన్, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీవో సైదులు, తహసీల్దార్ రజినీ తదితరులు పాల్గొన్నారు.



50 శాతం డబుల్ ఇండ్లను స్థానికులకు కేటాయించాలి

మల్లాపూర్, డిసెంబర్ 10: మల్లాపూర్ డివిజన్‌లో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను స్థానికులకు 50 శాతం కేటాయించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ మల్లాపూర్ డివిజన్ సమితి ఆధ్వర్యంలో ఓల్డ్ మల్లాపూర్‌లో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆయన సీపీఐ బృందంతో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జి. దామోదర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్‌రావు, కె. ధర్మేంద్ర, నారా నర్సింహ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్, డివిజన్ నేతలు శేఖర్, గిరిబాబు, అరుణ్, రవి, రాజన్, పాల్గొన్నారు.

పారిశ్రామిక రంగంలో మహిళలు రాణించాలి

కొండాపూర్‌లో బాలికల ఐటీఐ కళాశాలను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు,ఎమ్మెల్యే మల్లారెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 10: మహిళలు పారిశ్రామిక రంగాల్లో రాణించి ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతోనే ఘట్‌కేసర్‌లో బాలిక ఐటీఐ కళాశాలను ఏర్పాటు చేసినట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్ లోని సర్వే నంబర్ 110 లోని 3 ఎకరాల స్థలంలో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ సంస్థ ద్వారా రూ.7.96 కోట్ల (సీఎస్ఆర్) నిధులతో బాలికల కోసం నిర్మించిన బాలికల రెసిడెన్షియల్ ఐటీఐ కళాశాలను మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగ య్యా యాదవ్‌తో కలిసి మంగళవారం వారు ప్రారంభించారు. కార్యక్రమం లో ప్రిన్సిపల్ సెక్రెటర్ సంజయ్ కుమా ర్, కలెక్టర్ గౌతం పోట్రు, అడిషనల్ కలెక్టర్ జయేందర్ రెడ్డి, ఆర్డీవో సైదులు, పాల్గొన్నారు.

మంత్రికి వినతి

ఘట్‌కేసర్ పట్టణంలోని బస్టాండ్ స్థలం ఇరుకుగా ఉన్నందున పక్కనే ఉన్న బాల బాలికల పాఠశాలలను గురుకుల పాఠశాలలో విలీనం చేసి విశాలమైన బస్టాండ్‌ను నిర్మించాలని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ మంత్రి శ్రీధర్‌బాబుకు వినతి పత్రం అందజేశారు.

ఇద్దరు అదృశ్యం

షేక్ ఫయాజ్,

ప్రేమ్‌కుమార్ (ఫైల్)

జవహర్‌నగర్, డిసెంబర్ 10: జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పరిధిలోని బాలాజీనగర్‌లోని వీకే ఎన్‌క్లేవ్ అబ్సెన్స్ టవర్‌లో తగరం అశోక్‌కుమార్, భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తెతో కలిసి నివాసముంటున్నారు. అతని పెద్ద కుమారుడు తగరం ప్రేమ్‌కుమార్(20) ఓ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. గత కొన్ని రోజులుగా ప్రేమ్‌కుమార్ కళాశాలకు వెళ్ళటంలేదని తండ్రి మందలించాడు. దీంతో ప్రేమ్‌కుమార్ ఈనెల 9న ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగిరాలేదు. దీంతో ప్రేమ్‌కుమార్ ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్‌హెచ్‌వో సైదయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మరో ఘటనలో శాంతినగర్‌కాలనీలో షేక్ మహేరు నిస్సా, భర్త షేక్ ఫయాజ్, కుమారుడు, కుమార్తెతో కలిసి నివాసముంటున్నారు. ఈనెల 10న షేక్ ఫయాజ్(37) ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగిరాలేదు. దీంతో ఫయాజ్ ఆచూకీ కోసం వెతికినా సమాచారం లేదు. సనత్‌నగర్‌లో నివసించే ఫయాజ్ చిన్నమ్మతో గొడవలు ఉన్నాయని, అతని ఆచూకిలో ఆమె ప్రమేయం ఉండొచ్చని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి



మృతి చెందిన బ్రిజేశ్ పాల్

మేడ్చల్, డిసెంబరు 10: చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన బ్రిజేష్‌పాల్ బతుకుదెరువు బాట లో మేడ్చల్‌కు వచ్చి, కార్మికుడిగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని గిర్మాపూర్ చెరువులో ప్రమాదవశాత్తు పడ్డారు. ఈతరాక నీటి మునిగిపోయి మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఈతగాళ్ల సాయంతో అతడిని వెలికి తీశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు పక్కన నోట్ల ముక్కల మూటలు

మేడ్చల్, డిసెంబరు 10 : రోడ్డు పక్కన నోట్ల ముక్కల మూటలు కన్పించిన ఘటన మేడ్చల్ పట్టణ పరిధిలో చోటు చేసుకుంది. మేడ్చల్ పారిశ్రామిక చెక్‌పోస్టు నుంచి కిష్టాపూర్ రోడ్డులో రోడ్డుకిరువైపులా గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం నోట్లను ముక్క ముక్కలుగా చేసి సంచులో నింపి రోడ్డు పక్కన పడవేశారు. అందులో రూ.200వేలు, రూ.100, రూ.500 నోట్లను ముక్కలు ఉన్నాయి. రోడ్డుపై వెళ్తున్న ప్రయాణికులు వాటిని చూసి, ఆశ్చర్యచకితులయ్యారు. పెద్ద ఎత్తు నోట్లను ఇలా ముక్కలు చేసి, ఎందుకు పడవేసి ఉంటారో అని సందేహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం చెలామణిలో ఉన్న నోట్ల ముక్కలు చేయాల్సిన అవసరం ఏమి వచ్చిందని పరిసర ప్రాంతాల్లో చర్చనీయాంశంగా మారింది.

నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి

సీవరేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్

ఉప్పల్, డిసెంబర్ 10 : నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిలుకానగర్ డివిజన్‌లోని మల్లికార్జున్‌నగర్ కాలనీలో రూ.20 లక్షలతో చేపట్టనున్న సీవరేజీ పైప్‌లైన్ పనులకు కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి మంగళవారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ సంతోష్‌కుమార్, డీజీఎం రజనీకాంత్‌రెడ్డి, నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్‌రెడ్డి, కొకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, పిట్టల నరేష్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బలరాం, రామాంజనేయులు, ప్రసాద్, ప్రతాప్‌రెడ్డి, హనీఫ్, బాలేందర్, నర్సింగ్, కుమార్, ఫారూఖ్, అక్షయ్, శ్యాం, జయమ్మ, రాములమ్మ, రమ, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, అసోసియేషన్ అధ్యక్షులు అశోక్‌చారి, పెంటయ్య, సంతోష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 10: సమగ్ర శిక్షణ ఉద్యోగుల సర్వీస్‌లను రెగ్యులరైజ్ చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఫణికుమార్ అన్నారు. విద్యాశాఖ కార్యాలయాల్లో పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని, ఈ లోపు పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. 20 ఏండ్లుగా అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ తమను శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమానపనికి-సమానవేతనం వెం టనే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ ధర్నాలో జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, మండల విద్యాశాఖ కార్యాలయాల సిబ్బంది, క్లస్టర్ పాఠశాలల సిబ్బం ది, ఉన్నత పాఠశాలలోని ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి

మల్కాజిగిరి: ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీస్ నాయకులు అన్నారు. మంగళవారం ఏకసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్‌ను కలిసి ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శివకుమార్ మాదిగ, యాదగిరి, శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

చీర్యాల్‌లో అయ్యప్పస్వాములకు అన్నదానం

కీసర, డిసెంబర్ 10: మండలంలోని చీర్యాల్ మల్లికార్జునస్వామి ఆలయ ఆవరణలో అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.మంగళవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి సీఐ వెంకటయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి అయ్యప్పలతో కలిసి అన్నదానంలో పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

చక్రీపురంలో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చర్లపల్లి, డిసెంబర్ 10: చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రీపురంలో రూ.36లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ బీఆర్ఎస్ డివిజన్ సీనియర్ నాయకుడు నేమూరి మహేశ్‌గౌడ్ మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కేసి గంగిరెడ్డి, యాక య్య, ముఖేశ్‌నాయక్ పాల్గొన్నారు.

ఆల్‌ఫోర్స్ ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా

కళాశాల వద్ద ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకుల, తల్లిదండ్రులు.

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 10: తల్లిదండ్రులకు సమాచారం లేకుండా విద్యార్థులను పోలీసు స్టేషన్ పంపించడాన్ని వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ, విద్యార్థి సంఘం, తల్లిదండ్రుల ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్ లోని ఆల్‌ఫోర్స్ జూనియర్ కళాశాలలో విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగి ఓ విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆ విద్యార్థి తండ్రి సుధాకర్ రావు సహాయంతో సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అభినవ్ ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన విద్యార్థులు గోకుల్, రుత్విక్, లోకేష్ రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆశకార్యకర్తలపై దాడి దారుణం

మేడ్చల్, డిసెంబరు 10: వేతనాలు పెంచాలన్న డిమాండ్‌తో శాంతియుతంగా కోఠి మెడికల్ డైరెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టిన ఆశకార్యకర్తలపై దాడి చేయడం హేయనీయమని బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్ ఖండించారు. ఆశలు మహిళలను అని చూడకుండా మగ పోలీసులు దురుసుగా ప్రవర్తిస్తూ లాగేయడం దారుణమన్నారు.

నూతన నియామకం

చర్లపల్లి, డిసెంబర్ 10 : జిల్లా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా కాప్రా సర్కిల్‌కు చెందిన జీ.శ్రీనివాసులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చర్లపల్లి పారిశ్రామికవాడలో శ్రీనివాసులు మాట్లాడుతూ సీపీఎం పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్: భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు పార్టీ జిల్లా మూడో సభల సందర్భంగా ఉప్పల్‌కు చెందిన జే.వెంకన్న నియమితులయ్యారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన బాధ్యతను చిత్తశుద్ధితో నెరవేరుస్తామని తెలిపారు.